**GOVERNMENT DEGREE COLLEGE RAMPACHODAVARAM**

**MEGA BLOOD DONATION CAMP**

**NSS UNIT**

**DATE : 18-02-2025**

A Mega Blood Donation Camp was organized on 18th February 2025 at Government Degree College, Rampachodavaram. The event was a collaborative effort of the college's NSS Unit, Red Cross Society Paderu, and the Area Hospital Rampachodavaram. The event aimed at addressing the critical need for blood in the region and was a remarkable display of community spirit and cooperation.

The camp was inaugurated by distinguished guests, including ASR District Collector Shri Dinesh Kumar (IAS), ITDA PO Shri Katta Simhachalam (IAS), and Sub Collector Shri Kalpana Shri (IAS). Their presence underscored the importance of the initiative and inspired the participants.

Under the supervision of the College NSS Unit, the event was meticulously managed by NSS Chairman and Principal Dr. K. Vasudha, along with the NSS Program Officer Shri Ravi Kumar Dharavatu. The event saw an overwhelming response from volunteers and faculty members, with a total of 23 units of blood donated during the camp.

This blood donation camp was a significant contribution to the local community, highlighting the power of collective action in saving lives. The event concluded with a vote of thanks from the organizing committee, acknowledging all participants and volunteers for their selfless service.

The collaboration between the college, Red Cross Society, and the Area Hospital Rampachodavaram was pivotal in making the event a success, setting a benchmark for future initiatives.


GOVERNMENT DEGREE COLLEGE
RAMPACHODAVARAM
(Affiliated to Adikavi Nannaya University)
Accredited by NAAC With 'B' Grade
NSS Unit
"MEGA BLOOD DONATION CAMP"
Date : 18-02-2025
Organised by
NSS Unit


GOVERNMENT DEGREE COLLEGE
RAMPACHODAVARAM




# రక్తదానంతో ప్రాణాలు కాపాడాలి





**– ఏ.ఎస్.ఆర్.జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్**

రంపచోడవరం,మేజర్‌న్యూస్ : ఏజెన్సీ ప్రాంతంలోని యువతీ యువకులు రక్తదానం చేసి, అత్యవసర సమయంలో ప్రాణాలు కాపాడాలని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్‌కుమార్ పిలుపునిచ్చారు. రంపచోడవరం ప్రభుత్వ డిగ్రీకాలేజీలో మంగళవారం రెడ్‌క్రాస్‌ఆధ్వర్యంలో నిర్వహించిన బ్లడ్ డొనేషన్ క్యాంపుకు అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్, రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం, సబ్ కలెక్టర్ కెఆర్ కల్ప శ్రీ ముఖ్యఅతిథులుగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులకు అత్యవసర సమయంలో బ్లడ్ కావలసి ఉన్నప్పుడు రోగులకు బ్లడ్ ఇచ్చే విధంగా డోనర్లు బ్లడ్ ఇవ్వాలన్నారు. గత మూడు సంవత్సరాల నుండి 11 మండలాల్లో 2,560 యూనిట్లు రక్తదాతలు బ్లడ్ ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. యువతీ యువకులు ఎవరైనా మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చని ఆయన అన్నారు. రక్తదాన దాతలు అపోహలకు తావు లేకుండా రక్తదానం చేయాలన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో రెడ్ క్రాస్ సొసైటీ ప్రారంభించి మూడు సంవత్సరాల పూర్తవుతుందన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా బాల్య వివాహాలు, సికిల్ సెల్ ఎనీమియా, గంజాయి నివారణపై యువతీ యువకులకు అవగాహన కల్పించి నివారణ చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రంపచోడవరం మండలం రంప గ్రామంలో రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో 45 మంది వృద్ధులకు రగ్గులు పంచిపెట్టడం జరిగిందని ఆయన తెలిపారు. అదేవిధంగా ఈ నెల 19వ తేదీ బుధవారం చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రక్తదాన శిబిరం రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో జరుగుతుందని ఆయన తెలిపారు. ఏజెన్సీ ప్రాంతంలో యువతీ యువకులు మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేసి నిరుపేద గిరిజనుల ప్రాణాలు అత్యవసర సమయంలో కాపాడాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. బ్లడ్ డొనేషన్ చేసే కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు.

అదేవిధంగా అల్లూరి సీతారామరాజు జిల్లాలో యువతీ యువకులు బ్లడ్ డొనేషన్ క్యాంపులో పాల్గొని రక్తదానం చేయాలని జిల్లా కలెక్టర్ కోరారు. ముందుగా అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్, రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి, సబ్ కలెక్టర్, ఇతర అధికారులకు డిగ్రీ కళాశాల సిబ్బంది ఘన స్వాగతం పలికారు అదేవిధంగా అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ స్టేట్ మెంబర్ బొర్ర. నాగరాజు, జిల్లా వైస్ చైర్మన్ ఎస్.గంగరాజు, కార్యదర్శి జి. గౌరీ శంకర్, కోశాధికారి సూర్యారావు, కార్యవర్గ సభ్యులు ప్రసాద్ నాయుడు, మర్లమని, జిల్లా కోఆర్డినేటర్ లోహితస్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కె. వసుధ, డాక్టర్ యం.స్పందన, జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ మెంబర్ బాధ మహేష్ బాబు, డిగ్రీ కాలేజీ తెలుగు లెక్చరర్ రవికుమార్ రక్తదానం చేయడం జరిగింది. సిబ్బంది సత్తిబాబు, పండు తదితరులు పాల్గొన్నారు. అనంతరం రక్తదానం చేసిన దాతలకు జిల్లా కలెక్టర్ వారి చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందజేయడం జరిగింది.

epaper.eenadu.net

# రక్తదానంతో ప్రాణాలు కాపాడొచ్చు



**రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్ దినేష్‌కుమార్, పక్కన ఐటీడీఏ పీవో, సబ్‌కలెక్టర్**

*రంపచోడవరం, న్యూస్‌టుడే:* రక్తదానంతో ప్రాణాలు కాపాడొచ్చని కలెక్టర్ దినేష్‌కుమార్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. కలెక్టర్ దినేష్‌కుమార్ దీన్ని ప్రారంభించారు. ఐటీడీఏ పీవో కట్టా సింహాచలం, సబ్‌కలెక్టర్ కల్పశ్రీ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఏజెన్సీ ప్రాంతంలో రోగులకు అత్యవసర సమయాల్లో రక్తం అవసరమవుతోందన్నారు. ఏరియా ఆసుపత్రి బ్లడ్ బ్యాంకులో రక్తం నిల్వ ఉంటే ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. రెడ్‌క్రాస్ సొసైటీ ద్వారా రంప గ్రామంలో 45 మంది వృద్ధులకు రగ్గులు పంపిణీ చేశారు. ప్రిన్సిపల్ డాక్టరు కె.వసుధ, ఎస్‌ఎస్ పీవో రవికుమార్, రెడ్‌క్రాస్ సొసైటీ స్టేట్ మెంబర్ బొర్ర నాగరాజు, వైస్ ఛైర్మన్ గంగరాజు, కార్యదర్శి గౌరీశంకర్, బ్లడ్‌బ్యాంకు సిబ్బంది సత్తిబాబు, పండు తదితరులు పాల్గొన్నారు.

Date : 19/02/2025 EditionName : ANDHRA PRADESH ( ALLURI SEETARAMARAJU ) PageNo : 01